జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 17 | డిసెంబర్ | 2025 • పేజీలు : 4

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్



కారేపల్లి, డిసెంబర్ 16, ప్రజాజ్యోతి: మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సింగరేణి మండలంలో నేడు బుధవారం జరుగు గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం సందర్శించారు. కారేపల్లిలో పోలింగ్ కేంద్రంలో బందోబస్తే ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతిఒక్కరు

మిగతా 2 లో...



## తెలంగాణలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పీఎంజీఎస్ వై ద్వారా 1,023 కి. మీ. రోడ్లు

**రహదారుల సమస్యలపై పార్లమెంట్ లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి**

**నిర్మాణ నాణ్యత పర్యవేక్షణ, నిధుల వివరాలను కోరిన రామసహాయం**

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి: స్థానిక తెలంగాణ రాష్ట్రంలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ( పిఎంజీఎస్ వై ), ఆర్సిపిఎల్ డబ్ల్యూఈఏ ఆధ్వర్యంలో 1,023 కి. మీ. రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తెలంగాణలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో రహదారుల అనుసంధానంపై లోక్‌సభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ

మిగతా 2 లో...



## గ్రామ స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తల...

# పోరాటం అద్భుతమైనది

**కాంగ్రెస్ ప్రజా పాలనను రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున దీవిస్తున్నారు**

**విజన్ డాక్యుమెంట్ తో రాష్ట్రానికి భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు**

**2047 నాటికి 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్తు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం**

**దేశంలో అతి ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు**

**మధిర నియోజకవర్గంలో సర్పంచుల అభినందన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

మధిర ప్రజా జ్యోతి: రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటికే 85 శాతం స్థానాలు గెలుచుకుని కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని, ఇందిరమ్మ ప్రజా పాలనలో చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున దీవించి కాంగ్రెస్ నేతలను పెద్ద ఎత్తున గెలిపిస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం ఆయన మధిర నియోజకవర్గ కేంద్రంలో తాజాగా గెలిచిన సర్పంచుల అభినందన సభలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున స్థానాలు గెలుచుకొని విజయ దుందుభించి మోగించి చరిత్ర సృష్టించారని,పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా అత్యంత ప్రజాసామిక పద్ధతిలో జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు.ఫలితాలు హర్షించదగిన రీతిలో వెల్లడి అయ్యాయని డిప్యూటీ సీఎం అన్నారు.ఎవరు సర్పంచులుగా గెలిచిన ప్రభుత్వం తరపున న్యాయం చేస్తాం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు సమానంగా

మిగతా 2 లో...

## కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి అందుబాటులోకి తీసుకొని రావాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**జనవరి నాటికి ధంసలాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

**ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే, ఆర్ఓబీ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :స్థానిక కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి రావాలని, రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం ధంసలాపురం వద్ద ఖమ్మం–దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రైల్వే ఓవర్ బ్రిడ్జి,

మిగతా 2 లో...

## ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మూడవ విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు అన్ని ఏర్పాటు పూర్తి**

**నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలి**

**ఉదయం 7 గంటల నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్**

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ**



2 లో...

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్

(మొదటి పేజీ తరువాయి...)

సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు,రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు.సెక్షన్ 163 BNSS యాక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, నిబంధన అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సీఐ ఎన్. సాగర్, ఎస్ ఐ బి. గోపి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పీఎంజీఎస్ వై ద్వారా 1,023 కి. మీ. రోడ్లు



(మొదటి పేజీ తరువాయి...)

సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా రహదారి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.తెలంగాణలో 146 రహదారి పనులు, 112 వంతెనల నిర్మాణం ఆర్‌సీపీఎల్‌డబ్ల్యూఈఏ కింద తెలంగాణకు 146 రహదారి పనులు, 112 వంతెనలు మంజూరు చేసినట్లు కేంద్ర సహాయ మంత్రి వెల్లడించారు. మొత్తం 1,023కిలోమీటర్లు కాగా రూ.681.15 కోట్ల వ్యయంతో ఇప్పటివరకు 39 రహదారి పనులు (478 కి.మీ.), 50 వంతెనల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మిగిలిన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, 2026 మార్చి నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.నాణ్యత–నిధులపై కేంద్ర పర్యవేక్షణ పిఎంజిఎస్ వై కింద చేపడుతున్న రహదారి పనుల నాణ్యతపై మూడు స్థాయిల పర్యవేక్షణ వ్యవస్థ అమల్లో ఉందని కేంద్రం వివరించింది. ఎన్‌ఆర్‌ఐడీఏ సాంకేతిక పరిశీలన,జాతీయ–రాష్ట్ర స్థాయి నాణ్యత తనిఖీలు, సీఏజీ ఆడిట్‌ల ద్వారా నిర్మాణ నాణ్యతను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిధుల సకాల విడుదల కోసం రాష్ట్రాలతో నిరంతర సమీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.జాతీయస్థాయిలో ఇలా2016లో ప్రారంభించిన ఆర్‌సీపీఎల్‌డబ్ల్యూఈఏ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, బిహార్,ఛత్తీస్‌గఢ్,జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని 44 వామపక్ష ప్రభావిత జిల్లాల్లో రహదారి అనుసంధాన పనులు కొనసాగుతున్నాయని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.ఇప్పటివరకు 12,212 కి.మీ.రహదారులు, 701 వంతెనలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇందులో 9,764 కి.మీ. రహదారులు, 528 వంతెనలు పూర్తయ్యాయని, మొత్తం వ్యయం రూ.9,339.74 కోట్లు అని వివరించారు.

# గ్రామ స్థాయిలో కాంగ్రెస్ కార్యకర్తల పోరాటం అద్భుతమైనది

(మొదటి పేజీ తరువాయి...)

అభివృద్ధి చేస్తాం అని డిప్యూటీ సీఎం అన్నారు.ఈ విజయ దుందుభిలో కాంగ్రెస్ కార్యకర్తల కృషి పోరాటం అద్భుతమైనదని అన్నారు.మొదటి విడతలో చేపట్టిన నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు, ప్రతి ఇంటికి ఐదు లక్షలు ఖర్చు చేస్తున్న తీరు,రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వారి పక్షాన రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే 8,600కోట్లు ఆర్టీసీకి చెల్లించిందని డిప్యూటీ సీఎం వివరించారు.రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా అందులో 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఇందుకు గాను ప్రభుత్వం 13,500కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 85శాతం మంది 20 యూనిట్ల కింద ఉచిత విద్యుత్ కింద ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఇంటింటికి వెళ్లి చీరలు పంపిణీ చేస్తున్నామని వివరించారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నాం అన్నారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు.దేశంలోనే అతి ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సాధించిందని అభివృద్ధి చెందిన గుజరాత్ లాంటి రాష్ట్రాలు కూడా తెలంగాణ లతో పోటీ పడే పరిస్థితి లేదని డిప్యూటీ సీఎం అన్నారు.ఎక్కడ నదులకు ఆనకట్టలు కట్టాలి,ఏ ప్రాంతంలో రోడ్లు వేయాలి ఏ ప్రాంతంలో బుల్లెట్ ట్రైన్లు నడపాలి పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఫార్మా, ఐటీ పార్కులు ఎక్కడ నెలకొల్పాలు అనేది విజన్ డాక్యుమెంట్ 2047లో వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. 2017 కల్లా త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీని సాధించబోతున్నాం అందులో భాగంగా 1.39 లక్షల మెగావాట్ల విద్యుత్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం,ఎలా అందించబోతున్నామో ఈజన్ డాక్యుమెంట్లో వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు. విజన్ డాక్యుమెంట్ విడుదల చేసిన గంటల వ్యవధిలోనే 5.75 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తరలి వచ్చాయి,భవిష్యత్తులో రాష్ట్రంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలి రానున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర నియోజకవర్గంలో 131 సర్పంచ్ స్థానాలకు గాను 90 స్థానాలకు పైగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుచుకొని రికార్డు సృష్టించారని 1983 నుంచి చూస్తే ఈ స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నడు కూడా ఇంత పెద్ద మొత్తంలో సర్పంచ్ స్థానాలు గెల్చుకోలేదని,తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అద్భుత విజయాలు సాధించారని డిప్యూటీ సీఎం తెలిపారు.ప్రతి సర్పంచ్ కూడా రాగ ద్వేషాలకు అతీతంగా పనిచేయాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తే నాయకుడు కాలేడు అని డిప్యూటీ సీఎం వివరించారు.ఈరోజు నుంచే సర్పంచుల బాధ్యత మొదలైంది కేవలం వ్యవసాయమే కాదు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు విద్యా, వైద్య రంగాలపై సర్పంచులు దృష్టి సారించాలని నిత్యం సమీక్షించాలని తెలిపారు.పిల్లలు ఎంత బాగా చదువుకొని పైకి వస్తే వారు ఊరు గురించి అంత బాగా ఆలోచిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.సర్పంచులు పాఠశాలలను సందర్శించాలి అక్కడ బోధన ఎలా జరుగుతుంది వసతి సౌకర్యాలు ఎలా ఉన్నాయో సమీక్షించి ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దాలని తెలిపారు.విద్య, వైద్యం రంగాలపై సర్పంచులు ప్రత్యేకంగా దృష్టిసారించాలి ఈ రెండు అంశాలపై 24 గంటలు తాను అందుబాటులో ఉంటానని, ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తనకు నేరుగా ఫోన్ చేయవచ్చు లేదా తన కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని డిప్యూటీ సీఎం తెలిపారు.అంతరాలు లేని సమ సమాజం సృష్టించడం, ప్రపంచంతో పోటీపడేలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడమే ప్రజా ప్రభుత్వం ఎజెండా అని డిప్యూటీ సీఎం అన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక మూడవ విడత గ్రామాల్లో పోలింగ్ ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లాలో డిసెంబర్ 17న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా సింగరేణి మండలం కారేపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించారు. కేంద్రంలో ఆర్.వో.లు, పోలింగ్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి చెక్ లిస్టు ఆధారంగా అందినదా లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని, పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నిబంధనల మేరకు విధులు నిర్వర్తించాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. డిసెంబర్ 17 బుధవారం మూడవ విడతలో జిల్లా నందు ఏడు మండలాలు సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, సింగరేణి, ఏన్కూర్ పరిధిలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు.పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తామన్నారు.ఎన్నికల సిబ్బంది పోలింగ్ సరళిని, బ్యాలెంట్ పేపర్ ను బ్యాలెట్ బాక్స్ లో ఓటర్ల వేసే విధానాన్ని ఖచ్చితంగా పరిశీలించాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని, జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా పూర్తిచేయాలని, ఎక్కడ తొందరపాటు లేకుండా ఆర్ఓ పూర్తి భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని వివరించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీ పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్క ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ అన్నారు.పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీసిఈవో దీక్షా రైనా,మండల ప్రత్యేక అధికారులు రాజేశ్వరి, చందన్ కుమార్, సింగరేణి మండల తహసీల్దార్ రమేష్, యంపిడివో శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి అందుబాటులోకి తీసుకొని రావాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఖమ్మంకు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పరిశీలించారు.నమూనా మ్యాప్ లను చూసి ఏజెన్సీలకు సూచనలు చేశారు.నిర్మాణ దశలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసురావాలని, పనులను వేగవంతం చేసి జనవరి కల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో వేగం పెంచి ఖమ్మం–దేవరపల్లి జాతీయ రహదారిపై ధంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేరుపై బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు.ఖమ్మం ప్రజలకు, ప్రక్క రాష్ట్రం వారికి ఈ జాతీయ రహదారి ఉపయోగపడుతుందని తెలిపారు.రైల్వే ఓవర్ బ్రిడ్జి, కాంక్రిట్ వాల్ జనవరి నాటికి పూర్తి చేయాలని, రోడ్డు నిర్మాణంలో సేఫ్టీ నియమాలు పాటించాలని కలెక్టర్ అన్నారు.ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి, జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని తెలిపారు.నూతన సంవత్సరంలో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు, రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరుపై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ సర్వీస్ రోడ్లు, మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలని,జాతీయ రహదారి పనులకు సంబంధించి పెండింగ్ భూ సేకరణ పనులు నిరంతరం మానిటరింగ్ చేస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట నేషనల్ హైవే పిడి దివ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# టిజిఐఐసికి కేటాయించిన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్





- **పరిశ్రమల విస్తరణకు వేగవంతమైన చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:**జిల్లాలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం రఘునాథపాలెం మండలం జింకల తండా, పువ్వాడ నగర్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌళిక వసతుల అభివృద్ధి సంస్థ (టిజిఐఐసి) కు కేటాయించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పరిశ్రమలు నెలకొల్పడానికి స్థలం అనుకూలమైన పరిస్థితులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కేటాయించిన భూమి యొక్క విస్తీర్ణం, సరిహద్దులు, రహదారి అనుసంధానం, మౌళిక సదుపాయాల లభ్యతను సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. ప్రస్తుతం ఉన్న మొత్తం స్థలంను సేత్వార్, కాస్రా, నక్షా మ్యాప్ లను ఆధారంగా సమగ్రంగా సర్వే చేసి సరిహద్దులు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాను పరిశ్రమలకు అనుకూల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నదని, టిజిఐఐసి ద్వారా కేటాయించిన భూములను సమర్థవంతంగా వినియోగించి ఆర్థిక అభివృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మైనింగ్ ఎడీ సాయినాథ్, పరిశ్రమల శాఖ జీఎం సీతారాం నాయక్, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి అంత్యక్రియలు నిర్వహించిన తనయ



**సత్తుపల్లి డిసెంబర్16(ప్రజా జ్యోతి ):**తండ్రి తన కూతురే అంత్యక్రియలు నిర్వహించిన సంఘటన, తన చివరి కోరికను కూతురు నెరవేర్చినారు.సత్తుపల్లి వాస్తవ్యులు ఓరుగు పుల్లయ్య వయోభారంతో కూడిన,అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.ఆయనకు మగ సంతానం లేకపోవడంతో కొడుకే కర్మకాండలు నిర్వహించాలనే సాంప్రదాయానికి భిన్నంగా, ఆయన కోరిక మేరకు తన పెద్దకూతురు దుబ్బల కృష్ణవేణి తానే కర్మకాండలు నిర్వహించారు. ఈ విధంగా తండ్రి అంత్యక్రియలు కూతురు నిర్వహించడంతో పట్టణంలోని పలువురు ఆమెను ప్రశంసించారు. తండ్రి కోరికను కూతురు తీర్చినందుకు చాలా గర్వంగా ఉందని కొనియాడారు. కూతురు కూడా తండ్రి ఆశయాన్ని నెరవేర్చడంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## మధిర మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం

- **సిబ్బంది, విధులు, నూతన కార్యాలయం భవన నిర్మాణం వివరాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం**



**మధిర ప్రజా జ్యోతి :**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మంగళవారం మధిర మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్పంచుల అభినందన సభ అనంతరం ఆయన నేరుగా మున్సిపల్ కార్యాలయానికి వెళ్లారు. మున్సిపల్ కమిషనర్, కార్యాలయ సిబ్బందితో పలు అంశాలు చర్చించారు. మున్సిపల్ కార్యాలయం మొత్తం డిప్యూటీ సీఎం కలియ తిరిగారు. ప్రభుత్వ సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది ఎంతమంది ఉన్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంట్రా క్టు సిబ్బంది కి వేతనాలు ఎక్కడినుంచి చెల్లింపులు జరుగుతున్నాయి వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన కింద వచ్చిన దరఖాస్తులు వాటిని పరిష్కరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత నూతన మున్సిపల్ కార్యాలయం భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాప్ ను ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం పరిసరాల్లో పరిశుభ్రతను పరిశీలించారు.

## మూడో విడత ఎన్నికలకు సర్వం సిద్ధం.. కల్లూరు ఏసీపీ వసుంధర ఐపీఎస్





**సత్తుపల్లి డిసెంబర్16(ప్రజా జ్యోతి ):**మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సత్తుపల్లి, వి ఎం బంజర మండలం ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు,సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా, క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్ అనంతరం జరిగే ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ ఆంక్షలు అమల్లో ఉన్నందున నిబంధన కచ్చితంగా పాటించాలని అన్నారు. 7 క్లస్టర్లుగా ఏడు రూట్స్ మూడు జోన్స్ గా 150 పోలింగ్ కేంద్రాలు 150 మంది పిఓ లు 550 మంది ఒపివోలు 23 మంది ఆర్వోలు 7గురు రూట్ ఆఫీసర్లు ఎన్నికల విధుల్లో పాల్గొంటారని ఉదయం 07:00 గంటలకు ఎన్నిక స్టార్ట్ అవుతుందని మధ్యాహ్నం పీపీ1:00గంటకు ముగుస్తుందని, మధ్యాహ్నం 02:00గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమై సాయంత్రానికి ఫలితాలు వెలువడుతాయని తెలియజేశారు. ఇటువంటి మంచినీయ సంఘటన జరగవద్దని కావాలని చేస్తే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు.

## ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలి

- **అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్**






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:**స్థానిక మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియ ముగిసే వరకు పోలీస్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ డీసీపీ లా &అర్డర్ ప్రసాద్ రావు అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కల్లూరు, తల్లాడ మండలాల ఎన్నికల సందర్భంగా పోలీస్ బందోబస్తు సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడానికి పోలీస్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.విధినిర్వహణలో సిబ్బందికి ఏదైనా ఇబ్బందులు, ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఖచ్చితంగా పాటిస్తూ..ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

# వెంకటేశ్వరరావుని పరామర్శించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి డిసెంబర్16(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన భూక్యా వెంకటేశ్వరరావు వారి సతీమణి మంగమ్మ ఇటీవల ఖమ్మం ప్రభుత్వ ఆస్పటల్ నందు గుండె చికిత్స ఆపరేషన్ చేయించుకోగా,ఆ విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించినారు. ధైర్యంగా ఉండాలని, జాగ్రత్తగా మందులు వాడాలని,పలు సలహాలు సూచనలు అందజేశారు.

## మానవసేవయే మాధవ సేవ

- టిడబ్ల్యూజేఎఫ్ (H-2843)
- సకాలంలో చికిత్స అందింపజేసి ప్రాణాలు కాపాడిన నేతలు
- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు చక్రవర్తి, ఫెడరేషన్ బృందానికి పలువురి ప్రశంశలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో గుర్తు తెలియని వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు గుర్తించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్ నేతలు యూనియన్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తికి సమాచారం అందించగా... ఆసుపత్రి వైద్య ఉన్నత అధికారులు స్పందించే విధంగా చర్యలు చేపట్టి మెరుగైన చికిత్సను అందింపజేసి ఆ గుర్తు తెలియని వ్యక్తి ప్రాణాలను కాపాడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కు సర్వత్ర ప్రశంసల వెల్లువ వెల్లువెత్తింది.వివరాల్లోకి వెళితే.. ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్‌లోని వినాయకుడి గుడి వద్ద, గుర్తు తెలియని ఓ వ్యక్తి అస్వస్థతకు గురై, పెరాలసిస్ లక్షణాలతో క్షీణించిన స్థితిలో కనిపించాడు.అటుగా వెళ్తున్న ఆటో డ్రైవర్లు ఈ పరిస్థితిని గమనించి, అతని వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించగా, వణుకుతున్న గొంతుతో మాట్లాడలేని పరిస్థితిలో ఉండటంతో పూర్తి సమాచారం ఇవ్వలేక పోయాడు. అతడు ఆకలితో ఉన్నాడని గుర్తించిన ఆటో డ్రైవర్లు వెంటనే భోజనం పార్సల్ తెప్పించి మానవీయతతో అతనికి ఆహారం అందించారు. ఈ విషయాన్ని అంబులెన్స్ డ్రైవర్ ఎర్ర గంగాధర్‌కు తెలియజేయగా,ఆయన టి.డబ్ల్యూ.జే.ఎఫ్ కార్యవర్గ సభ్యుడు, టీజీ–24 ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ శ్రీధర్ ద్వారా జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తికి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన, జిల్లా ప్రభుత్వాసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్‌ను జిల్లా అధ్యక్షులు, చక్రవర్తి, యూనియన్ కార్యవర్గ సభ్యుడు టీజీ 24 చానెల్ జర్నలిస్ట్ శ్రీధర్ లు ఫోన్‌లో సంప్రదించి, పరిస్థితిని వివరించారు.. వారి సూచన మేరకు గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ నరేందర్‌ను సంప్రదించగా, ఆయన తక్షణమే స్పందించి సిబ్బందిని అక్కడికి పంపించారు. తక్షణమే స్పందించిన ప్రభుత్వ వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతో ఆ గుర్తు తెలియని వ్యక్తి ప్రాణాపాయ స్థితి నుంచి కోలుకున్నాడు. ప్రస్తుతం అతనికి ఆరోగ్య ఆరోగ్య పరిస్థితితి నిలకడగా ఉందని వైద్య అధికారులు తెలిపారు.గుర్తుతెలియని వ్యక్తి ఆరోగ్యాన్ని కాపాడిన వారిలో పరోక్ష సహాయ సహకారాలు అందించిన ఆటో డ్రైవర్ల, అంబులెన్స్ డ్రైవర్ గంగాధర్ లకు టి.డబ్ల్యూ.జే.ఎఫ్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.జర్నలిస్టుల సమయోచిత స్పందన పట్ల పలువురు మేధావులు, విద్యా వంతులు,జర్నలిస్టులు,ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేడే ప్రజా తీర్పు... గెలుపు ఎవరికి వరిస్తుందో

- ఉదయం 07:00గంటల నుంచి మధ్యాహ్నం 01:00గంట వరకు పోలింగ్
- మధ్యాహ్నం 02:00 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం సాయంత్రానికి ఫలితాలు వెల్లడి








**సత్తుపల్లి డిసెంబర్16(ప్రజా జ్యోతి )** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో 3వ విడతగా సత్తుపల్లి మండలం లో ముమ్మరంగా ఎన్నికల హడావుడి వేడెక్కింది. సత్తుపల్లి మండలంలోని 21 పంచాయతీలకు 52 మంది సర్పంచి అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్టుగా బరిలో సిద్ధంగా ఉన్నారు. బుధవారం జరిగే ఎన్నికల ఉదయం07:00 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు ఎన్నికలు జరుగుతాయని, మధ్యాహ్నం 02:00 గంటల సమయం నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమ వుతుందని, సాయంత్రం కల్లా సర్పంచ్ అభ్యర్థుల, ఉప సర్పంచ్ అభ్యర్థుల ఫలితాలు వెలువడుతాయి కాబట్టి ప్రజా తీర్పు ఏ విధంగా ఉంటుందనేది ఓటర్ మహాశయులు నిర్ణయిస్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనేక ప్రలోభాలు ఉన్న పంచాయతీల్లో వ్యక్తిగతం పై ఆధారపడుతుందని, ప్రతి ఒక్కరు ఓటు వేసే ముందు ఆలోచించి,ఆచితూచి ప్రజలే నిర్ణయం తీసుకుంటారు కాబట్టి సర్పంచి అభ్యర్థుల గెలుపులో అంచనాలు ఎక్కువగా తారుమారు అయ్యే అవకాశం ఉంది. మండలంలోని బుగ్గపాడు గ్రామంలో బి ఆర్ ఎస్ అభ్యర్థిగా బొడ్డు రోజాలక్ష్మీ ఆమెకి ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి మోదుగుముడీ తులసి దేవి బరిలో ఉన్నారు. ఆ గ్రామస్తులు అంచనాల ప్రకారం బొడ్డు రోజాలక్ష్మీ కి గెలుపు అవకాశాలు ఉన్నాయని వ్యక్తం చేస్తున్నారు. బేతుపల్లి గ్రామ పంచాయతీ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కొప్పుల శ్రీనివాసరావు, స్వతంత్ర అభ్యర్థిగా దొడ్డ రాజేంద్రప్రసాద్ బరిలో ఉండగా గట్టిపోటీ గా ఉండే అవకాశం ఉందని, చెరుకుపల్లి గ్రామపంచాయతీ అభ్యర్థిగా అఖిలపక్ష నాయకులు, కాంగ్రెస్ నాయకులు బలపరిచిన బొమ్మారెడ్డి విజయ్ కుమార్ రెడ్డి తన ప్రత్యర్థి స్వతంత్ర అభ్యర్థి అయిన పొట్ల బాబు రావు పోటీ చేయగా అన్ని పార్టీల మద్దతు విజయ్ కుమార్ రెడ్డికి ఉండటంతో గెలుపు దిశగా ఆయన ఉన్నారు. గంగారం గ్రామం పంచాయతీ తరపు నుండి కాంగ్రెస్ అభ్యర్థి అన్ని పార్టీల అభ్యర్థి అయిన కాకర్ల రేవతి ఆమె స్వతంత్ర ప్రత్యర్థి కనసాని కమల బరిలో ఉండగా,కాకర్ల రేవతి పక్కా గెలుపుగా గ్రామపంచాయతీ ఓటర్లు ఆమె గెలుపు అన్నట్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు, గౌరి గూడెం గ్రామ పంచాయతీ నుండి బి ఆర్ ఎస్ అభ్యర్థి పట్టే లక్ష్మి ఆమె ప్రత్యర్థులు తోటకూర అనూష, తోటకూర పూజిత బరిలో ఉండగా గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది, కాకర్లపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ టిడిపి బలపరిచిన అభ్యర్థి చల్లారి వెంకటేశ్వరరావు ఆయన ప్రత్యర్థిగా ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు పబ్బు బాబురావు, పొదిలి మారేశ్వర్ రావు పోటీలో ఉండగా కాంగ్రెస్ అభ్యర్థి చల్లారి గెలుపు అన్నట్లుగా గ్రామస్తులు తెలిపారు. కిష్టాపురం గ్రామపంచాయతీ నుంచి సర్పంచ్ బరిలో 5గురు అభ్యర్థులు ఉన్నారు, అజ్మీర ప్రసాద్, దారావత్ సామేలు ,పొన్నగంటి జోగారావు, తోటచర్ల భాను ప్రకాష్,ముత్తిని భద్రాచలం అభ్యర్థులు పోటీలో ఉండగా పొన్నగంటి జోగారావుకు గెలుపు అవకాశాలు ఉండే పరిస్థితి ఉంది. కొత్తూరు గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి అయినంపూడి సత్యనారాయణ తన ప్రత్యర్థి బిఆర్ఎస్ నుండి అయినంపూడి శ్రీనివాస్ రావు ను బరిలో ఉంచగా పోటాపోటీగా ఉండే అవకాశం ఉంది. పాకలగూడెం గ్రామపంచాయతీ నుండి బి ఆర్ ఎస్ అభ్యర్థి ధారావత్ మంగయ్య ఆయన ప్రత్యర్థి దారావత్ సునీత కాంగ్రెస్ పార్టీ బరిలో ఉండగా దారావత్ సునీత గెలుపు దిశగా పయనం,రేగల్లపాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి మెచ్చు దేవరాజు, బి ఆర్ ఎస్ నుండి వడ్డంగి రవీంద్ర బరిలో ఉండగా రవీంద్ర గెలుపు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం, రేజర్ల గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నుండి భీమిరెడ్డి అరుణ, తమ ప్రత్యర్థులు వీసంపల్లి శ్రీదేవి, దేశి రెడ్డి సత్యవతి, సింగపోగు అనూష బరిలో ఉండగా భీమిరెడ్డి అరుణ కాంగ్రెస్ పార్టీ నుంచి స్వల్ప మెజారిటీతో గెలిచే అవకాశాలు ఉన్నట్లు గ్రామస్తుల వివరణ, రుద్రాక్షపల్లి గ్రామపంచాయతీ నుండి నలుగురు అభ్యర్థులు సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా కుంటా వెంకటేశ్వరరావు, గంటా శ్రీనివాసరావు, పాయం నాగేంద్రబాబు,సారా రాజ్ కుమార్ బరిలో ఉండగా గంట శ్రీనివాసరావు గెలుపు దిశగా పయనం, అదేవిధంగా సదాశివుని పేట సర్పంచ్ బరిలో బి ఆర్ ఎస్ అభ్యర్థిగా దుబ్బాక యశోద తమ ప్రత్యర్థులు చాట్ల దుర్గ, బంక సునీత పోటీలో ఉండగా దుబ్బాక యశోద గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నట్లు సమాచారం, సిద్ధారం గ్రామపంచాయతీ నుంచి ముగ్గురు అభ్యర్థులు బరిలో తోటకూర మధు,తోటకూర లక్ష్మణరావ, బొడ్డు నాగరాజు బరిలో ఉండగా గట్టి పోటీ ఉండే అవకాశం ఉంది, తాళ్ళమడ గ్రామ పంచాయతీ నుంచి కోటా కృష్ణయ్య, సరికొండ వంశీ బరిలో ఉండగా గట్టి పోటీ ఉంటుంది, తుంబూరు గ్రామపంచాయతీ నుండి చీకటి చిట్టిరావు, తమ ప్రత్యర్థి అభ్యర్థి కూసంపూడి వీరబాబు బరిలో ఉండగా గట్టి పోటీ ఉండే అవకాశాలు ఉన్నాయి,యాతాల కుంట గ్రామపంచాయతీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి తాటి ఈశ్వరి,తమ ప్రత్యర్థి అయిన మెచ్చు శ్రీలక్ష్మి బరిలో ఉండగా తాటి ఈశ్వరి గెలిచే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని రామానగరం వంటెద్దు వెంకటమ్మ, నారాయణ పురం తెల్లూరి లక్ష్మి, రామ గోవింద పురం నుండి మందపాటి మౌనిక రెడ్డి, ఏకగ్రీవంతో సర్పంచ్ పదవులను చేజిక్కించుకున్నారు.

# నేషనల్ హైవే నిర్మాణ పనుల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- అభివృద్ధి పనుల భూ సేకరణ అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలి
- జిల్లాలో పురోగతిలో ఉన్న జాతీయ రహదారుల భూ సేకరణ స్థితిగతులు, నిర్మాణ పనులుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా పూర్తవడానికి మిగులు భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో భూసేకరణ ప్రక్రియ, నేషనల్ హైవే నిర్మాణ పురోగతి పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం–దేవరపల్లి, ఖమ్మం–కురవి సెక్షన్, నాగపూర్–అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మిగులు భూముల భూసేకరణకు చర్యలు వేగవంతం చేయాలన్నారు.మేజర్ బ్రిడ్జిలు, వియుపి లు, ఆర్ఓబి త్వరితగతిన పూర్తి చేయాల న్నారు. నాగ పూర్–అమరావతి ప్యాకేజి–1 మరియు 2 భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.పరిహార చెల్లింపులు పూర్తిచేసి, భూమిని స్వాధీనం చేసుకోవాలని అన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, ఎన్ హెచ్ఏఐ పిడి రామాంజనేయ రెడ్డి,ఇఇ యుగంధర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.